# బీఆర్ఎస్‌కే మా మద్దతు

- సీఎం సభకు తరలివచ్చిన పలువురి మనోగతం
- సభ సక్సెస్‌తో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

ఖానాపూర్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై మాట్లాడారు. రైతుబంధు ఉండాలంటే జాన్సన్ నాయక్ గెలవాలి.. రైతుబంధు వేస్ట్ అనే కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవాలా.. రైతుబంధు ఉండాలనే పార్టీ అభ్యర్థి జాన్సన్ గెలవాలా మీరు నిర్ణయం తీసుకోవాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. నమస్తేతెలంగాణ కొందరిని పలకరించింది. వారి మాటల్లోనే..

### బీఆర్ఎస్‌కే నా ఓటు..



ఖానాపూర్ టౌన్, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందిస్తున్నారు. దీంతో ఎన్నో ఏండ్లుగా బీడులో ఉన్న భూములు సాగులోకి వచ్చాయి. సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. ఇంతా చేస్తున్న బీఆర్ఎస్‌కు మరోసారి ఓటు వేసి గెలిపించుకుంటాం.

- ఎం రాజు (ఖానాపూర్)

### మళ్లీ కేసీఆరే సీఎం కావాలె..



ఖానాపూర్ టౌన్, నవంబర్ 26 : సీఎం కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం. గతంలో వందల్లో ఉన్న పింఛన్ ఒక్కసారిగా పెంచి మాలాంటి పేదలను ఆదుకున్నారు. ఆయన లాంటి నాయకుడు ఉండాలి. సార్‌ను ఒక్కసారి చూసిపోదామని వచ్చినా. సారే మళ్లీ సీఎం కావాలి. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సార్‌కే మా మద్దతు..

- సత్తవ్వ, బీర్సాయిపేట్

### అందరికీ మేలు చేసిండు..



ఖానాపూర్ టౌన్, నవంబర్26 : ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిండు. ఆయన సీఎం అయ్యాక ముస్లింలకు షాదీముబారక్, పండుగ తోఫా, పిల్లలకు చదువుకునేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిండు. ఇలా అన్ని వర్గాల వారిని సమానంగా చేస్తుండు. అందుకే ఆయన మళ్లీ సీఎం కావాలి. తప్పకుండా ఈ సారి కారు గుర్తుకు ఓటు వేసి సారును గెలిపించుకుంటాం..

- షేక్ అజ్గర్ (ఉట్నూర్)

### సబ్బండ వర్గాలను ఆదుకున్నది కేసీఆరే



ఖానాపూర్ రూరల్, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలను ఆదుకున్నది కేవలం కేసీఆర్ ప్రభుత్వమే. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని ఈ పది ఏండ్లలో చేసి చూపించారు. తెలం గాణలో పల్లె, పట్టణాల అభివృద్ధి చూసి పక్క రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. కుల వృత్తుల వారికి సర్కారు అండగా నిలిచింది. బీఆర్ఎస్‌కే నా ఓటు.

- సంద రాకేశ్ (ఖానాపూర్)

### ఆదివాసుల జీవితాలను మార్చింది కేసీఆరే



ఖానాపూర్ రూరల్, నవంబర్ 26 : తెలంగాణ రాక ముందు మా పరిస్థితులు చాలా హీనంగా ఉండే. అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు మాకు అందేటివి కావు. ప్రతి రోజూ కూలి చేసుకుంటు బతుకుతుంటిమి. మా జీవితాలను మార్చింది సీఎం కేసీఆర్ సారే. తెలంగాణ వచ్చినంక ఆదివాసుల సంక్షేమా నికి సర్కారు ప్రత్యేక కృషి చేస్తున్నది.

- నైతాం భూమిక గోండుగూడ (ఖానాపూర్)

# సీఎం కేసీఆర్ సభ సైడ్‌లైట్స్

ఖానాపూర్, నవంబర్ 26 : ఖానాపూర్‌లో ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన సైడ్‌లైట్స్..

- ఉదయం11 గంటలకే సభ ప్రాంగణం పూర్తిగా నిండిపో యింది.
- సంక్షేమ పథకాలను వివరిస్తూ చేసిన నృత్యాలు, కళాకారులు పాడిన పాటలు ప్రజల ను ఆకట్టుకున్నాయి.
- సభా వేదిక ఎదుట ఏర్పాటు చేసిన ఓట్ ఫర్ కారు, కారు గుర్తుకే మన ఓటు ప్లకార్డు చూపరులను బీఆర్ఎస్ వైపు ఆకర్షించేలా చేసింది.
- ఖానాపూర్‌కు మధ్యాహ్నం 1:07 నిమిషాలకు సభ ప్రాంగణం పైనుంచి సీఎం కేసీఆర్ హెలికాప్టర్ రావడంతో సభికులు కేరింతలు కొట్టారు.
- 1:10 గంటలకు సాయిబాబా ఆలయం పక్కన హెలికాప్టర్ దిగారు. ప్రత్యేక వాహనంలో సభా స్థలికి చేరుకున్నారు.
- ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌తో పా టు ప్రముఖు కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేయగా, మహిళలు తిలకందిద్దారు.
- 1:15 గంటలకు సభా వేదికపైకి చేరుకున్నారు.
- 1:27 నుంచి 1:55 గంటల వరకు ప్రసంగించారు.
- రానున్న రోజుల్లో రూ. 5 వేల పింఛన్ పెంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో సభికులు విజిల్స్ వేస్తూ కేరింతలు కొట్టారు.
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కేటీఆర్ దత్తత తీసుకున్నాడనడంతో చప్పట్లు, కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది.
- కాంగ్రెస్‌కు ఓటు వేయలంటే ప్రజలు ఆలోచన చేయాలని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి ఒకేసారి ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయని చెప్పారు.
- ఎవరెమన్నా.. ఏం మాయమాటలు చెప్పిన రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని సీఎం కేసీఆర్ చెప్పడంతో ప్రజలు పైకి లేచి జై కొట్టారు.
- మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రత్యేక వాహనంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు.
- మధ్యాహ్నం 2:00 గంటలకు హెలికాప్టర్‌లో తిరిగి జగిత్యాల సభకు బయలుదేరారు.

# సీఎం కేసీఆర్‌ను కలిసిన నాయకులు



ఖానాపూర్ సభలో సీఎం కేసీఆర్‌ను కలిసి నమస్కరిస్తున్న శేఖర్‌రావు

జన్నారం, నవంబర్ 26 : ఖానాపూర్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు జన్నారం మండలంలో 29 గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. సభ వేదికపై సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మండలానికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు కలిసి అభివాదం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి భరత్‌కుమార్, మున్వర్ అలీఖాన్, అల్ల నరేశ్, బోర్లకుంట ప్రభుదాస్, చెట్‌పెల్లి గంగన్న, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, జక్కు భూమేశ్, జాడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



ఉట్నూర్ : నినాదాలు చేస్తున్న నాయకులు

దస్తురాబాద్, నవంబర్ 26 : ఖానాపూర్ పట్టణంలో జరిగిన సీఎం కేసీఆర్ సభకు ఆదివారం వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, మండల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తమ వాహనాల్లో వెళ్లారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**పెంబిలో..**

పెంబి, నవంబర్ 26 : ఖానాపూర్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి రైతులు, నాయకులు, ప్రజలు ఆదివారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు గాండ్ల శంకర్, మహేందర్, రమేశ్, నర్సయ్య, దేవేందర్ పాల్గొన్నారు.



దస్తురాబాద్: సీఎం సభకు తరలివెళ్తున్న నాయకులు

**ఉట్నూర్‌లో..**

ఉట్నూర్, నవంబర్ 26 : ఖానాపూర్‌లో నిర్వహించిన కేసీఆర్ సభకు ఉట్నూర్ నుంచే కాకుండా చుట్టు పక్క గ్రామాల కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. దూట మహేందర్, పోషవ్వ, బబిత, ఉస్మాన్, రవి, రాజన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ డే



ఎన్‌సీసీ విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

ఉట్నూర్ రూరల్, నవంబర్ 26 : మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో గల తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బానోత్ హరిత సిబ్బందితో కలిసి అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ, ఎన్‌సీసీ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్ గంగామణి, ఏఎన్‌వో నాగ శ్రావణి పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఉట్నూర్ రూరల్ నవంబర్ 26 : గంగన్నపేట్ గ్రామంలో బొనకంటి సుభాష్ ఆధ్వర్యంలో ఐక్య మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశానికి దిక్సూచి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి రాజ్యాంగ విలువలను తెలుసు కోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు